- కరెంటు కోతలపై సబ్ స్టేషన్‌కు రైతుల తాళం
- పోలీసుల డీపీలతో సైబర్ మోసగాళ్ల కాల్స్!
- బీఎస్ఈలో ఒక్కరోజే 8 లక్షల కోట్లు ఆవిరి
- స్టేట్‌హోం ఎదుట అంగన్‌వాడీల మహా ధర్నా
- ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టండి: జగన్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 20.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+8/4 Pages: 12+8/4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 45 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

శనివారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి సాయంత్రం 6-00 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 1-48 వరకు. వర్జ్యం: పగలు 12-05 నుంచి పగలు 1-37 వరకు. రాహుకాలం: ఉదయం 9-07 నుంచి ఉదయం 10-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-52 నుంచి ఉదయం 7-36 వరకు. అమృతకాలం: రాత్రి 9-13 నుంచి రాత్రి 10-45 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శుక్రవారం విమానాలు రద్దవడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల పడిగాపులు

మైక్రో 'స్టాప్' విపత్తు :(

ఇంటర్నెట్ ప్రపంచంలో అతిపెద్ద ఉపద్రవం!

'క్రాడ్‌స్ట్రైక్' అప్‌డేట్‌లో బగ్‌తో తలెత్తిన సమస్య

ఇంటర్నెట్ వాడే అన్ని రంగాలపైనా ప్రభావం

పలు దేశాల్లో స్తంభించిన బ్యాంకింగ్ వ్యవస్థ

గందరగోళంగా మారిన విమానయాన సేవలు

శంషాబాద్‌లో 36 విమాన సర్వీసుల రద్దు

7-8 గంటలపాటు ప్రయాణికుల పడిగాపులు

బ్లూస్క్రీన్ ఎర్రర్‌తో విండోస్ సేవల్లో తీవ్ర అంతరాయం

టెక్‌లోకం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన 'బ్లూస్క్రీన్ ఎర్రర్'తో సాంకేతిక విపత్తు తలెత్తింది. ఊహించని ఉపద్రవం ఫలితంగా విశ్వవ్యాప్తంగా లక్షల కంప్యూటర్లు మొరాయించాయి. అనూహ్య పరిణామంతో అన్ని దేశాల్లో గందరగోళం మొదలైంది. ఇంటర్నెట్ ఆధారిత వ్యవస్థలన్నీ స్తంభించాయి. ఐటీ కంపెనీల్లో కంప్యూటర్లు షట్‌డౌన్ అవగా.. స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. బ్యాంకుల్లో లావాదేవీలు, ఎయిర్‌పోర్టులో విమానాలు నిలిచిపోయాయి. ప్రభుత్వ కార్యకలాపాలకూ, టీవీ చానళ్ల ప్రసారాలకూ ఆటంకాలు తప్పలేదు! సైబర్‌దాడి నుంచి రక్షించాల్సిన సాఫ్ట్‌వేర్ 'క్రాడ్‌స్ట్రైక్' అప్‌డేషన్‌లో వచ్చిన బగ్‌తో ఈ ప్రమాదం జరిగినట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. చివరికి సమస్యను పరిష్కరించడంతో ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. కానీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ›7

మాఫీకి మరో మెలిక!

రుణమాఫీ కాకుంటే ఫిర్యాదు చేయాలట.. నెలరోజుల్లో చెప్తామంటున్న సర్కార్

- లక్ష లోపు అందరికీ పూర్తిచేశామంటున్న ప్రభుత్వం
- కాని వారు ఏఈవోలను సంప్రదించాలని సూచన
- మాఫీ కాక, జాబితాలో పేర్లులేక రైతుల్లో ఆందోళన
- బ్యాంకర్లు, అధికారుల చుట్టూ అన్నదాతల చక్కర్లు
- మరో లిస్ట్ వస్తదంటూ తిప్పిపంపుతున్న బ్యాంకర్లు
- రుణగ్రహీతల సమాచారమంతా బ్యాంకుల దగ్గరే..
- అయినా ఇన్ని లోపాలెట్లా జరిగాయని రైతుల ప్రశ్న

రుణాలు తీసుకున్నోళ్ల పేర్లున్నాయి. పాస్‌బుక్‌లు బ్యాంకుల దగ్గరే ఉన్నాయి. అవసరమైనోళ్ల ఆధార్, పాన్‌కార్డుల వివరాలూ ఉన్నాయి. ఎంత రుణం తీసుకున్నారనే లెక్కలూ లీడ్ బ్యాంకుల్లో ఉన్నాయి. లక్షలోపు రుణాలు తీసుకున్నోళ్లు ఎందరున్నారో.. ఒక్క బటన్ నొక్కితే.. డాటా అంతా కండ్లముందు కనపడుతుంది. ఈ వ్యవస్థలోనే కేసీఆర్ రైతుబంధు జమచేసినప్పుడు పైసా పైసా లెక్క పక్కాగా రైతుకు చేరిపోతుండె. ఫోన్లు టింగ్ టింగుమని మోగిపోతుండె. మరి ఇప్పుడేమైంది?

రుణమాఫీ చేస్తామని 7 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు. ఆగస్టు 15 నాటికి పూర్తిచేస్తానని 3 నెలలుగా సీఎం చెప్తూనే ఉన్నారు. అయినా 15నిమిషాల్లో తేలాల్సిన లెక్కలపై ఇప్పటికీ స్పష్టత లేదు. అంతా గందరగోళం! ఎవరికి మాఫీ అయ్యిందో తెలీదు. కానివారికి ఎందుకు కాలేదో చెప్పే నాథుడే లేడు. సమాధానం చెప్పలేని స్థితిలో సర్కారు కొత్తపాట అందుకున్నది. మాఫీ కానివారు ఫిర్యాదు చేసుకోవాలని, నెలరోజుల్లో కారణం చెప్తామని అంటున్నది. సాగుపనులు వదిలి సర్కారీ దప్తర్ల చుట్టూ ఫిర్యాదు పత్రాలతో రైతులు మళ్లీ చక్కర్లు కొట్టాల్సిందేనా? ›2

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి యూనియన్ బ్యాంక్‌లో రుణమాఫీ వివరాలు తెలుసుకుంటున్న రైతులు

మాఫీ చెయ్యకుంటే ఇడిసిపెట్టేదేలేదు

నా పేరుమీద లక్షా అరవై వేల రూపాయలు, భార్యపేరు మీద అరవై వేల రూపాయలు పంట రుణం తీసుకున్నం. ఇప్పటి వరకు పైసలు పడలేదు. రుణమాఫీ సంగతి ఏందో తెలుసుకుందామని హుస్నాబాద్ ఎస్బీఐ బ్యాంకుకు వచ్చిన. రుణమాఫీ జరగలేదని చెప్పిన. మెసేజ్ కూడా రాలేదని ఫోన్ చూపించిన. మాకు రుణమాఫీ రాకుంటే సీఎం రేవంత్‌రెడ్డి దాక పోతం. అస్సలు ఊకోం. మాకెందుకు పైసలు రావద్దు? అర్హతలన్నీ ఉన్నప్పుడు రావాల్సిందే. నలుగురిని కూడగట్టుకొని హైదరాబాద్ దాక పోత. అస్సలు ఇడిసిపెట్టేదేలేదు.

-రామంచ వెంకటరెడ్డి, రైతు, అంతకపేట (సిద్దిపేట జిల్లా)

రుణమాఫీపై చెప్పిందెంత.. చేసిందెంత?

- రైతులను దగా చేసిన రేవంత్
- ఏదో ఘనకార్యం చేసినట్టు సంబురాలు ఎందుకు?
- కొండను తవ్వి ఎలుకను పట్టినందుకా?
- మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి

›2

లక్ష రుణమాఫీ కానోళ్లు లక్షల్లోనే!

- కాంగ్రెస్ అబద్ధాలకు గోబెల్స్ ఆత్మహత్య చేసుకునే టోడు
- రేవంత్ సర్కారు చేసింది గోరంత.. చెప్పేది కొండంత
- రుణమాఫీకి ఇన్ని షరతులా?
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

›2

బదిలీల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం రాత్రి కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ముందు రాస్తారోకో చేపట్టిన నర్సులు

నర్సింగ్ బదిలీల్లో రచ్చ

లాంగ్ స్టాండింగ్ జాబితా నుంచి పేర్లు మాయం

ఖాళీ పోస్టుల జాబితాను ప్రదర్శించని అధికారులు

బదిలీ కౌన్సెలింగ్‌లో చిచ్చుపెట్టిన సిఫారసు లేఖలు

పెద్దఎత్తున డబ్బు చేతులు మారినట్టు ఆరోపణలు

ఉస్మానియా మెడికల్ కాలేజీలో నర్సుల ఆందోళన

డీపీహెచ్ ఘెరావ్.. కోఠిలో రాత్రి దాకా రాస్తారోకో

నిరసనలతో కౌన్సెలింగ్ నిలిపివేసిన అధికారులు

హైదరాబాద్, జూలై 19 (నమస్తే తెలంగాణ)/సుల్తాన్‌బజార్: డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (డీపీహెచ్) విభాగంలో నర్సింగ్ బదిలీల ప్రక్రియ రసాభాసగా మారింది. కౌన్సెలింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ వందల మంది నర్సులు శుక్రవారం రాత్రి కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ముందు రాస్తారోకో ›10వ పేజీలో

NISSAN

నాలుగేళ్ల విజయ యాత్ర

భారత ఆటో మార్కెట్ ఛాంపియన్ నిస్సాన్ మాగ్నైట్

నిస్సాన్ మాగ్నైట్ సాటిలేని ధరకు సొంతం చేసుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం మరొకటి లేదు. ఆటోమేటిక్ మోడల్ ట్రాక్షన్ కంట్రోల్, వెహికల్ డైనమిక్ కంట్రోల్, ABS/EBD, హిల్ స్టార్ట్ అసిస్ట్ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ వంటి భద్రతా ఫీచర్లతో పాటు 4-స్టార్ NCAP రేటింగ్‌తో అందుబాటులో ఉంది.

- మాన్యువల్ కేవలం రూ.5.99 లక్షలతో ప్రారంభమవుతుంది.
- అలాగే ఆటోమేటిక్ మోడల్ రూ.6.59 లక్షలు మరియు
- CVT వేరియంట్ రూ.9.84 లక్షల నుండి అందుబాటులో ఉంటుంది.

- మాన్సూన్ ఆఫర్లు జూలై 20 వరకు ఎక్స్ఛేంజ్/లాయల్టీ బోనస్ 65,000* రూపాయల వరకు డిస్కౌంట్.
- 100% వరకు లోన్ లభిస్తుంది*.
- 3 సంవత్సరాల వరకు ఉచిత పిరియాడిక్ సర్వీస్.
- 6.99% అతి తక్కువ వడ్డీ రేటు.
- ప్రభుత్వ ఉద్యోగులు, ఎంచుకున్న కార్పొరేట్ ఉద్యోగులు, రైతులు, NRI వినియోగదారులకు ప్రత్యేక ప్రయోజనాలు.
- CSD, CPC సౌకర్యం అందుబాటులో ఉంది.

మరిన్ని వివరాల కోసం కాల్ చేయండి.

For Sales Enquiry contact *Terms & Conditions Apply

VIBRANT NISSAN
M.G.Road +91 97311 63074
Erragadda +91 97311 62644
Gachibowli +91 97311 62725

LAKSHMI NISSAN
Narayanaguda +91 97311 58035
Nagole +91 97311 58602

గ్రూప్-2 వాయిదా

డిసెంబర్‌లో పరీక్షకు టీజీపీఎస్సీ నిర్ణయం

అభ్యర్థుల ఆందోళనతో దిగొచ్చిన సర్కార్

చర్చలు జరిపిన డిప్యూటీ సీఎం విక్రమార్క

వెనువెంటనే టీజీపీఎస్సీ వాయిదా ప్రకటన

పోస్టుల పెంపుపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

›6

ఇటు వర్షాలు.. అటు వరద

వాయుగుండంగా మారిన అల్పపీడనం

మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

వాగుల్లో వరద ఉధృతి.. రాకపోకలు బంద్

దేవాదుల బరాజ్ 52 గేట్లు ఎత్తివేత ›5

పెదవాగు కింద 400 ఎకరాలు ముంపు

హైడ్రా చైర్మన్‌గా ముఖ్యమంత్రి

పాలక మండలి.. విధి విధానాలు ఖరారు

15మంది ఉన్నతాధికారులతో సబ్ కమిటీ

హైడ్రా కిందే అసెట్ ప్రొటెక్షన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్ సపోర్ట్‌వింగ్‌లు ›6

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Venkobb FRESH CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 70	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	110	191
	Retail Live Bird kg	Skin Less kg
	132	218

Conditions Apply.

Issued in the interest of consumers